సూర్యోదయ వార్త

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 20 | శుక్రవారం 9.10. 2026 | పేజీలు :4 | వెల: 2

మోదీ గద్దె దిగు లేకుంటే ప్రజలే దింపుతారు



- 13 కోట్ల ఓట్ల గల్లంతు ఎలా సాధ్యం?
- దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్ల తొలగింపు వెనుక కుట్ర
- ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు బీజేపీ ప్రభుత్వాన్ని రక్షించలేవు
- ఓటు బచావో.. దేశ్ బచావో ప్రదర్శనలో సీఎం రేవంత్ రెడ్డి

2

కేంద్రంలో అధికారాన్ని నిలబెట్టుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని దొడ్డిదారిన కుట్రలు చేస్తే ప్రజలే తిరుగుబాటు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని గద్దె దించడం ఖాయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈడీ, ఐటీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులతో బెదిరిస్తూ ఇకపై ఏమాత్రం బీజేపీ ప్రభుత్వాన్ని రక్షించుకోలేరని స్పష్టం చేశారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరిట దేశవ్యాప్తంగా ఓట్లను గల్లంతు చేస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని, లేనిపక్షంలో ప్రధాని మోదీయే తన పదవికి రాజీనామా చేసి గద్దె దిగాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ సూర్యోదయ వార్త

సీఈసీ రాజీనామా చేయాల్సిందే

మోదీ, షాకు సద్బుద్ధి కలగాలి ■ రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఆర్టీసీ విలీనం

- టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్
- పెండింగ్‌లో ఉన్న అన్ని ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం
- బాణం గుర్తును గెలిపించండి... ఉద్యోగ భద్రత కల్పిస్తాం



అఫ్జల్‌గంజ్: కార్మిక పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఆర్టీసీ ప్రభుత్వం విలీనం తథ్యమని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ పెండింగ్‌లో ఉన్న అన్ని ఆర్టీసీ కార్మికుల సమస్య లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ, ఐఎన్ టీయూసీ బలపరచిన టీడబ్ల్యూయూ అధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి బాణం గుర్తును గెలిపించాలని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధ వారం హైదరాబాద్, గౌలిగూడ, సీబీఎస్‌లో వేలాది మంది కార్మికులతో తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూని యన్ (టీడబ్ల్యూయూ) భారీ బహిరంగ సభ నిర్వహిం చింది.

టీడబ్ల్యూయూ అధ్యక్షుడు మొగిళ్ల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 97 డిపోల్లో జరుగుతున్న ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో తెలం గాణ వర్కర్స్ యూనియన్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని, సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులు కూడా ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ కార్మి కులకు రెండు డీఏలు మంజూరు చేయడంతో పాటు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు.

కార్మికుల డిమాండ్లలో అనేకం అసెంబ్లీలో ఆమోదం పొందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రాంమోహన్, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ ప్రొ.కోదండ రామ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, టీడ బ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి, చల్ల నర్సింహారెడ్డి, ఐఎన్‌టీయుసీ జాతీయ ఉపాధ్యక్షుడు జి.సత్యజిత్ రెడ్డి,, ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్.డి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నాగన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి తెలంగాణ సిద్ధం: మంత్రి తుమ్మల



రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పారదర్శకంగా, రైతులకు ప్రయోజ నకరంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేయాల్సిన మార్గదర్శకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూ స్తోందన్నారు. కేంద్ర మార్గదర్శకాలు అందిన వెంటనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టి, రైతులకు పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. గురు వారం అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల.. 2026-27 సంవత్సరానికి ఈ పథకం కింద రూ.147.99 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 60 శాతం, బీసీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే జమ కానుందన్నారు.రైతులు తమకు నచ్చిన కంపెనీ నుంచి, మెరుగైన నాణ్యత, తక్కువ ధర ఉండే పరికరాలను స్వేచ్ఛగా కొనుగోలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా గతంలో ఉన్న 19 రకాల పరికరాలను ఇప్పుడు 37 రకాలకు పెంచారని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు మేలు చేసేలా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో కస్టమ్ హైరింగ్ సెంటర్ల ఏర్పాటుపై అధ్యయనం చేయనున్నట్టు మంత్రి వివరించారు. వచ్చే మంగళవారం జరిగే 'రైతు నేస్తం' కార్యక్రమంలో రైతులు, ఎఫ్‌పీఓల ప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు సేకరించి పథకానికి తుది రూపం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

రాజ్యాంగ సంస్థలు ఎవరి సొత్తు కాదు

- విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నాలు
- అనవసర గందరగోళం సృష్టించరాదు
- మాజీ న్యాయమూర్తుల ఘాటు వ్యాఖ్యలు!



దేశవ్యాప్తంగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా అందోళనలు మిన్నంటు తుండగా, సంఘ్‌పరివార్‌కు సన్నిహితంగా ఉండే 42 మంది సుప్రీంకోర్టు, హైకోర్టు మాజీ న్యాయమూర్తులు ఆయనను, ఎన్నికల కమిషన్‌ను సమర్థించారు. ఈ మేరకు గురువారం ఒక బహిరంగ లేఖ విడుదల చేశారు. కచ్చితమైన ఓటర్ల జాబితాలు, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు మద్దతు ఇవ్వడమే ఎన్నికల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఉద్దేశమని పేర్కొన్నారు. "5 దశాబ్దాలకు పైగా ఈ దేశాన్ని పాలించిన ఒక పార్టీ, ఇప్పుడు తమను ఎన్నుకున్న వ్యవస్థలోనే అవకతవకలు జరిగాయని ఆరోపిస్తోంది. అది బంటరిగా ఈ పని చేయడం లేదు. ఎంపిక చేసిన కేసులతో సుదీర్ఘ చరిత్ర కలిగిన కార్యకర్తల సంఘాలు ఈ ఆరోపణలకు చట్టబద్ధత ముసుగు కల్పిస్తున్నాయి" అని పేర్కొన్నారు.

క్షమాగుణం వల్లే నేరాల పెరుగుదల

- మరణశిక్షలను జీవిత ఖైదుగా మార్చడంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు
- క్షమించే ధోరణికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిందే
- పెరోల్‌పై వచ్చి భార్యను హత్య చేసిన ఖైదీ ఉదంతం ప్రస్తావన
- అరుదైన వాటిలో అత్యంత అరుదైన కేసులపై మారుతున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి
- మహిళలపై నేరాల కట్టడికి కఠిన చర్యలు అవసరమన్న సుప్రీంకోర్టు

2



జఘన్య నేరాలకు పాల్పడిన నిందితుల కు విధించిన మరణశిక్షలను యావజ్జీవ కారాగార శిక్షలుగా తగ్గించడం, న్యాయ స్థానాలు ప్రదర్శించే అతి క్షమా గుణమే దేశంలో తీవ్రమైన నేరాలు పెరగడానికి దారితీస్తోందని, ఈ ధోర ణికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకా ల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసిం ది. గతంలో 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ప్రాతిపదికన శిక్షలు ఉండేవని, నాటి రోజుల్లో హత్యలు అరుదుగా జరగడమే దానికి కారణమని, కానీ నేటి రోజుల్లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ధర్మాసనం ఆవేదన వ్యక్తం చేసింది.

పాఠశాలల్లో మార్కుల ఆన్‌లైన్ నమోదుకు విద్యాశాఖ కొత్త మార్గదర్శకాలు

రాష్ట్రంలోని పాఠశాలల్లో సమ్మేటివ్ అసెస్మెంట్(ఎస్ఏ1) పరీక్షల మూల్యాంకనం, మార్కుల నమోదు విధానంలో పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎంపిక చేసిన 9 జిల్లాల్లో ఆరో తరగతి, అన్ని జిల్లాల్లో తొమ్మిదో తరగతి విద్యార్థుల ఎస్ఏ1 జవాబు పత్రాలను ఎక్స్‌టర్నల్ ఎవాల్యు యేషన్ పద్ధతిలో పరిశీలించిన అనంతరం, మార్కు లను హెచ్ఎంల పర్యవేక్షణలో స్కూల్ స్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. పాఠశాల విద్య డైరెక్టర్ ఈ మేరకు రాష్ట్రంలోని జిల్లా విద్యాశాఖాధికారులకు (డీఈఓలకు) సర్కు లర్ ద్వారా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అందులో జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తయిన వెంటనే, ఎంఈఓలు వాటి ఫలితాల జాబితాను మూల్యాంకనం చేసిన పేపర్లతో సహా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయాలి. హెచ్ఎంలు ఆ మార్కుల జాబితాలను అందుకుని, విద్యార్థుల మార్కులతో పాటు వారి హాజరు వివరాలు, సహ-పాఠ్య ప్రణాళిక మార్కులను ఏ విధమైన తప్పులు లేకుండా వెంటనే డిపార్ట్‌మెంట్ వెబ్‌పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. సమ యాభావం వల్ల జాప్యం జరగకుండా ఉండేందుకే మూల్యాంకన కేంద్రాల నుండి మార్కుల పత్రాలను నేరుగా స్కూళ్లకు పంపి, హెచ్ఎంల నేతృత్వంలోనే ఈ ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ఆదేశించారు.




14న సింగరేణి కార్మిక గర్జన సభ

- ముఖ్య అతిథిగా కేటీఆర్
- సింగరేణి ఎన్నికలు నిర్వహించాలి
- బోనస్‌గా లాభాల్లో పూర్తి వాటా అందించాలి
- ఇచ్చిన హామీలు తీర్చాల్సిందే
- బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీష్‌రావు

3

పొలం పనులకు వెళ్లి వస్తూ.. చంటి బిడ్డను మోస్తూ..!

ఏటూరు నాగారం. ములుగు జిల్లా అక్టోబర్ 08(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



గిరిజన ప్రాంతాల్లో మహిళల కష్టం. వారి జీవన పోరాటం వర్ణనాతీతం. కడుపున పుట్టిన బిడ్డను కంటికి రెప్పలా కాపాడుకుంటూనే. మరోవైపు జీవనోపాధి కోసం కష్టపడడం వారి దైనందిన జీవితంలో భాగమైపోయింది. ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం గంటల కుంట గ్రామానికి చెందిన శాంతి అనే గుత్తి కోయ మహిళ దృశ్యమే ఇం దుకు సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. ప్రకృతి ఒడిలో జీవించే గుత్తి కోయ లు కష్టానికి. ప్రేమానురాగాలకు ఈ చిత్రం ఒక ప్రతిరూపం...

ఈ-హెచ్ఆర్ఎంఎస్‌తో

ఉద్యోగుల డేటా నమోదు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



3

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల్లో సవరణలకు అవకాశం

- తప్పులుంటే ఆన్‌లైన్‌లో వివరాల సవరణ
- తిరస్కరణలపై క్లెయిమ్‌లు, అభ్యంతరాల నమోదుకు అవకాశం



భగీరథ్ కేసు వార్తలపై హైకోర్టు ఆంక్షలు!

- పోక్సో కేసు ప్రచారంపై మధ్యంతర ఉత్తర్వులు
- దర్యాప్తు పూర్తికాకముందే దోషిగా చిత్రీకరిస్తున్నారంటూ పిటిషన్



ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు.





ఏటూరు నాగారం. ములుగు జిల్లా అక్టోబర్ 08(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)

ములుగు జిల్లా ఏటూరు నాగారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురువారం ముందస్తు బతుకమ్మ సంబరాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి.రేణుక ప్రారంభించి. అనంతరం ఆమె మాట్లాడుతూ – బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబ మనీ, బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఉయ్యాల పాటలు కోలాటపాటలు ఆటలతో కళాశాల ఆవరణంలో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్, డి.నవీన్ సిహెచ్ . వెంకటయ్య, డాక్టర్, పి. జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి, రమేశ్, శ్రీధర్, రాజశేఖర్, భావన భారతి, భాస్కర్, శ్రీకాంత్,ప్రశాంతి, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల సమావేశం...



మంగపేట అక్టోబర్ 08(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

మంగపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం , ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆదేశాల మేరకుమండల కేంద్రంలో ఎం ఎల్ సి గ్రాడ్యుయేట్ మీటింగ్ ను నిర్వహించారు .ఈ సమావేశానికి అతిథిగా మూడు మండలాల కో కన్వీనర్ డాక్టర్ మై పతి సంతోష్ హాజరైనారు, ఈ సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపుకై పార్టీ శ్రేణులు కృషి చేయాలని అయినా అన్నారు, మంగపేట మండల అధ్యక్షులు రావుల జానకిరావు ఆధ్వర్యంలో పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది, ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాల్లో పట్టా బద్రులను గుర్తించి వారి ఓటు నమోదు కార్య క్రమాన్ని చేపట్టాలని, నరేంద్ర మోడీ సంక్షేమ పథ కాలను వివరించి, కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగుల ప్రయోజనంకై ప్రవేశ పెట్టిన పథకాలపై వారికి అవగాహన కల్పించాలని అన్నారు, పట్టభద్రుల ఓట్లతో గతంలో గెలిచిన నాయకులు ఏనాడు నిరుద్యోగుల సమస్యలు వారి ఉపాధి అవకాశాలపై ఎప్పుడు ఆలోచన చేయలేదని అన్నారు, ఈ సమావేశంలో పాల్గొన్నవారు లి కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామిడి సురేష్ పటేల్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్లి ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రంగాని వీరన్ కుమార్ సీనియర్ నాయకులు కున్నం వెంకట్ రెడ్డి. ప్రధాన కార్యదర్శిలు బడే జగన్మోహన్, నిడదవోలు శ్రీనివాస్ బీజేవైఎం మండల అధ్యక్షులు మూతి రవి బూత్ అధ్యక్షులు ఇస్లావత్ శివకుమార్ గాజర్ల సంతోష్, రమేష్. పాల్గొన్నారు.

ఐక్య కూటమి గెలుపుతోనే ఆర్టీసీ పరిరక్షణ

ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాడే సంఘాలను గెలిపించండి

21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి



సుజాత నగర్ సూర్యోదయ వార్త అక్టోబర్ 08 :

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎస్ డబ్ల్యు ఎఫ్, టిఎంయు, టిడబ్ల్యూయు, ఐఎన్ టియుసి కూటమినీ గెలిపించాలని 21 వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి కోరారు. కొత్తగూడెం బస్ డిపో వద్ద ఐక్య కూటమి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ఐక్య కూటమికి ఓట్లు వేస్తే ఆర్టీసీ సంస్థ కోసం కట్టుబడి పని చేస్తారని తెలిపారు. ఆర్టీసీ సంస్థ ప్రైవేటుపరం చేయాలని ప్రయత్నం చేస్తున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నికరంగా పోరాడే ఐక్య కూటమిని గెలిపించాలని కార్మికులను కోరారు. పదేళ్ల తర్వాత జరుగుతున్న ఎన్నికల్లో కార్మికులు తమ ఓటు హక్కు ద్వారా కార్మిక హక్కులను కాపాడుకోవాలని అందుకు కార్మిక హక్కుల కోసం పోరాడే సంఘాలనే గెలిపించాలని సూచించారు. సంస్థ పరిరక్షణ, ఉద్యోగ భద్రత, ఖాళీ పోస్టుల భర్తీ వంటి అంశాలపై నికరంగా పోరాడుతున్న ఐక్య కూటమినీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

అడవులు.. వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత..!



ఏటూరునాగారం. అక్టోబర్ 08(సూర్యోదయ వార్త . ములుగు ప్రతినిధి .)

– జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఏటూరు నాగారంలో గురువారం అడవులు వన్య ప్రాణులు సంరక్షణపై అడవి శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. అడవులు. వన్యప్రాణులు సంరక్షణలో ప్రజలు అధికారులు. ప్రజా ప్రతినిధులు. మేధావులు రాజకీయ నాయకులు. ప్రజా ప్రతినిధులు. మీడియా ప్రతినిధులు చురుకైన భాగ్యశమం కావాలని అటవీశాఖ అధికారులు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే అడవులు. వన్యప్రాణులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో సుమారు 87 శాతం మేర అటవీ ప్రాంతం ఉందని అందుకే ములుగు అడవుల జిల్లాగా పిలవడం. సమచీతమనే అధికారులు తెలిపారు. సహజ వనరులు సంస్కృతి సంప్రదాయాలతో ముడిపడిన ఎటునాగారం ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. గిరిజన కుంభమేళా పర్యాటక ప్రాంతాలు. వన్యప్రాణుల అభయారణ్యాలు . సహజ సౌందర్యం కారణంగా దేశంలోనే వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారనే తెలిపారు.

వేటగాళ్లను సంరక్షకులుగా మారుస్తాం..

వన్యప్రాణులను వేటాడడం వేటాడడం నేరం అనే విషయంపై స్థానిక ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పి స్తున్నట్లు అధికారులు తెలిపారు. వేటకు ఉపయోగించే పరికరాలు. పనిముట్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు వేటగాళ్లకు అవగాహన కల్పించి. వారిని వన్య సంరక్షకులుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే వేటకు సంబంధించిన పరికరాలు గణనీయంగా తగ్గాయని ప్రజలు. మీడియా అందిస్తున్న సహకారం ఇం దుకు ప్రధాన కారణమని అధికారులు తెలిపారు. రానున్న వన్యప్రాణుల వారోత్సవాలనాటికి వేటకు సంబంధించిన పరికరాలు పూర్తిగా కనిపించని స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో అటవీశాఖ పనిచేస్తుందని వెల్లడించారు...

తుడుం దెబ్బ మంగపేట మండల కమిటీ మార్పుల ఎన్నిక



మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 08(సూర్యోదయ వార్త . ములుగు ప్రతినిధి.)

ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం జరిగిన సమావేశం డిసెంబర్ 9న ప్రగతి భవన్ హైదరాబాద్ ముట్టడి ఆదివాసీ చట్టాలు పంచాయతీరాజ్ చట్టం పేసా చట్టం 2006 పూర్తిగా అమలు చేయాలని నిరుద్యోగులకు ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలి మన చట్టాలు మన జీవోలు మన అస్తిత్వం మన మనుగడ మన ఐటీడీల అభివృద్ధి ఆదివాసి విద్యార్థి సమస్యలు ఆదివాసి సమస్యలు మొదలగు సమస్యలపై చర్చలు చేసి మనం కాపాడుకోవాలని తెలంగాణ రాష్ట్రతుడుందెబ్బ ఉపాధ్యక్షులు బాలకృష్ణ ఆదివాసులను ఉద్దేశించి మాట్లాడారు – ఈ యొక్క కమిటీ ఎన్నిక ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా జిల్లా అధ్యక్షులు నల్లె బోయిన లక్ష్మణ్ దొర ఆధ్వర్యంలో జరిగింది మండల కమిటీ తుడుందెబ్బ మంగపేట ఎన్నిక మండల అడ్వైజర్ గుమ్మడి సారయ్య మండల గౌరవ అధ్యక్షులు కోరేం మొగిలి మండల అధ్యక్షులు పూనెం ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి కొమరం శివాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోలెం రామకృష్ణ ఉపాధ్యక్షులు యాలం శ్రీనివాస్ కొమరం మనోజ్ సహాయ కార్యదర్శి పాయం నరసింహారావు భాగ్యరాజ్ కార్యదర్శిలు రామచందర్ ప్రచార కార్యదర్శులు చంద మహేష్ కోశాధికారి తల్లడి సమ్మయ్య అధికార ప్రతినిధి సంస్కృతిక కార్యదర్శి చీమల శ్రీను తదితరులు పాల్గొన్నారు మరియు ఏ ఎస్ యు ఆదివాసీ విద్యార్థి సంఘం ఎన్నిక మంగపేట మండల కమిటీ గౌరవ అధ్యక్షులుగా పాయం సతీష్ అధ్యక్షులు వట్టం ప్రకాష్ ప్రధాన కార్యదర్శి కొండ వసంత్ ఉపాధ్యక్షులు కొమరం వాసు కోశాధికారి యాలం రమేష్ అధికార ప్రతినిధి చౌలం వెంకటేశ్వర్లు ఏ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక లక్ష్మణ్ చేత ఎన్నుకోబడింది ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల జగన్ మండల నాయకులు విద్యార్థి సంఘంనాయకులు పాల్గొన్నారు..

స్మశాన వాటికకు సరైన రహదారి లేక నరకయాతన...!

- నడుము లోతు నీటిలోనూ శవ యాత్ర.
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వెంగళరావుపేట గ్రామస్తులు..





వెంకటాపురం.. నూగూర్ అక్టోబర్ 08(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పేడ్ వీరాపురం గ్రామ పంచాయతీ వెంగళరావు పేట గ్రామంలో మానవత్వాన్ని ప్రశ్నించే సంఘటన దృశ్యాలు గురువారం వెలుగు చూశాయి. గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లడానికి కనీసం రహదారి లేకపోవడంతో మృతదేహాన్ని గ్రామస్తులు నడుము లోతు నీళ్లలో బురదల మోస్తూ తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు అడుగుల లోతులో మృతదేహాన్ని మోసుకెళ్లిన అదృశ్యం గ్రామ ప్రజల హృదయాలను కదిలించింది. అనేకసార్లు పంచాయతీ మండలాధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు అభ్యర్థించిన ఎలాంటి చర్యలు లేకపోవడంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చివరికి గమ్యమైన స్మశాన వాటికకు చేరుకోవాలని స్థితి మనోత్వానికి తగినదేనా అని వారు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే స్మశాన వాటికకు పక్క దారి నిర్మించాలని తాత్కాలికంగా అయినా గాని దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈ సమస్యపై గ్రామీణాభివృద్ధి పంచాయతీ శాఖ వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. ...

మీ ప్రమాణం' యాప్ ద్వారా ఉద్యోగుల హాజరు నమోదు చేయాలి..



ములుగు జిల్లా అదనపు కలెక్టర్ -రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి..

ములుగు. అక్టోబర్ 08(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)

ప్రభుత్వ ఉద్యోగుల సమయపాలన, పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ప్రవేశపెట్టిన 'మీ ప్రమాణం' యాప్ ద్వారా అధికారులు, సిబ్బంది హాజరు నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి సూచించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో 'మీ ప్రమాణం' యాప్ వినియోగంపై వివిధ శాఖల నోడల్ అధికారులు, ఉద్యోగులకు జిల్లా అదనపు కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాప్‌లో నమోదు, వినియోగించే విధానం, ముఖగుర్తింపు ద్వారా హాజరు నమోదు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా ప్రజలకు అందించేందుకు ఉద్యోగుల సమయపాలన కీలకమని తెలిపారు. జిల్లా స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రెగ్యులర్, కాంట్రాక్టు, పొరుగు సేవల ఉద్యోగుల వివరాల నమోదును సంబంధిత శాఖల నోడల్ అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఉద్యోగులు తమ చరవాణిలోని 'మీ ప్రమాణం' యాప్ ద్వారా ముఖగుర్తింపుతో హాజరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఉద్యోగి గుర్తింపుతో పాటు హాజరు నమోదు చేసే ప్రదేశాన్ని ధ్రువీకరించే సదుపాయం ఈ యాప్‌లో ఉందని వివరించారు. కార్యాలయానికి వచ్చినప్పుడు, విధులు ముగించుకుని వెళ్లేటప్పుడు నిర్దేశిత విధానం ప్రకారం హాజరు నమోదు చేయాలని సూచించారు.ముఖగుర్తింపు, కార్యాలయ స్థాన నిర్ధారణ ద్వారా ఇతరుల తరఫున హాజరు నమోదు చేయడాన్ని నివారించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. శాఖాధిపతులు తమ పరిధిలోని ఉద్యోగుల హాజరు వివరాలను పర్యవేక్షించేందుకు, హాజరు నివేదికలను పరిశీలించేందుకు యాప్‌లో సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగులు కార్యాలయ వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను సకాలంలో అందించాలని సూచించారు. యాప్‌లో ఉద్యోగుల పేర్లు, ఉద్యోగ గుర్తింపు సంఖ్యలు, శాఖ, హోదా, చరవాణి సంఖ్య తదితర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని తెలిపారు. నమోదు, ముఖగుర్తింపు, హాజరు నమోదులో సాంకేతిక సమస్యలు తలెత్తితే సంబంధిత నోడల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సందేహాల నివృత్తి కోసం 'మీ ప్రమాణం' యాప్ జిల్లా నోడల్ అధికారి, ఈడీఎం దేవేందర్‌ను సంప్రదించాలని తెలిపారు.ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన సాంకేతిక బృందం ప్రతినిధులు యాప్‌లో నమోదు చేసుకునే విధానం, ముఖగుర్తింపు ద్వారా హాజరు నమోదు, కార్యాలయ స్థాన నిర్ధారణ తదితర అంశాలను వివరించి ఉద్యోగుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఐటీడీఏ ఎస్‌డీసీ ప్రతాప్, 'మీ ప్రమాణం' యాప్ నోడల్ అధికారి ఈడీఎం దేవేందర్, హైదరాబాద్ సాంకేతిక బృందం ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..



తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగింపు..

- బతుకమ్మ లు ఆడే స్థలాన్ని సైతం శుభ్రం..
- గ్రామపంచాయతీ నీ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం.....
- లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ - మొగిలిపల్లి రవీందర్..





తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 08(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయితీకి 50 కిలోమీటర్ దూరంలో ఉన్న లవ్వల లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లు పేరుకుపోవడంతో ఉన్న విషయాన్ని గుర్తించిన లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ ఆధ్వర్యంలో గురువారం డోజర్ బండితో చెత్తచెదారాన్ని తొలగించడం అలాగే బతుకమ్మ ఆడే స్థలాన్ని గుర్తించి డోజర్ బండితో క్లీన్ చేయించారు. అలాగే గ్రామపంచాయతీ సిబ్బందితో సీసీ రోడ్లను క్లీన్ గా శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు.అలాగే కొత్తగా వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ లెవెల్ లో ఉన్న ఇండ్లను సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ – మొగిలిపల్లి రవీందర్ మాట్లాడుతూ. లింగాల గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనులు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోడెమ్ రాజేష్ ఉప సర్పంచ్ నాలి ఉషారాణి వార్డ్ మెంబర్ చేపల సురేష్ గ్రామస్తులు పూనం సుధాకర్ వట్టం లక్ష్మీనారాయణ వాసం సాంబశివరావులు పాల్గొన్నారు.

ఐక్య కూటమి గెలుపుతోనే ఆర్టీసీ పరిరక్షణ

- ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాడే సంఘాలను గెలిపించండి
- 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి



సుజాత నగర్ సూర్యోదయ వార్త అక్టోబర్ 08

: ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎస్ డబ్ల్యు ఎఫ్, టిఎంయు, టిడబ్ల్యూయు, ఐఎన్ టియుసి కూటమినీ గెలిపించాలని 21 వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి కోరారు. కొత్తగూడెం బస్ డిపో వద్ద ఐక్య కూటమి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ఐక్య కూటమికి ఓట్లు వేస్తే ఆర్టీసీ సంస్థ కోసం కట్టుబడి పని చేస్తారని తెలిపారు. ఆర్టీసీ సంస్థ ప్రైవేటుపరం చేయాలని ప్రయత్నం చేస్తున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నికరంగా పోరాడే ఐక్య కూటమిని గెలిపించాలని కార్మికులను కోరారు. పదేళ్ల తర్వాత జరుగుతున్న ఎన్నికల్లో కార్మికులు తమ ఓటు హక్కు ద్వారా కార్మిక హక్కులను కాపాడుకోవాలని అందుకు కార్మిక హక్కుల కోసం పోరాడే సంఘాలనే గెలిపించాలని సూచించారు. సంస్థ పరిరక్షణ, ఉద్యోగ భద్రత, ఖాళీ పోస్టుల భర్తీ వంటి అంశాలపై నికరంగా పోరాడుతున్న ఐక్య కూటమినీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పాత బస్టాండ్‌కు బస్సులను పునరుద్ధరించాలి..

మంగపేట వర్తక సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతి..



మంగపేట, అక్టోబర్ 08(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా మంగపేట లో పాత బస్టాండ్‌కు బస్సుల రాకపోకలను పునరుద్ధరించాలని కోరుతూ గురువారం మంగపేట వర్తక సంఘం ప్రతినిధులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంబంధిత అధికారులకు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వర్తక సంఘం నాయకులు మాట్లాడుతూ.. డిపో మేనేజర్ తెలిపిన వివరాల ప్రకారం రోడ్డు ఆక్రమణలు, రోడ్డుపై అడ్డంగా వాహనాల పార్కింగ్ మరియు విద్యుత్ తీగలు దిగువకు ఉండటం వల్లే బస్సులు పాత బస్టాండ్‌కు రావడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి, టూ వీలర్లు, కార్లను క్రమపద్ధతిలో పక్కకు పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. పాత బస్టాండ్‌కు తిరిగి బస్సులు వచ్చేలా వ్యాపారులు, స్థానిక ప్రజలు మరియు వాహనదారులు సంపూర్ణంగా సహకరించాలని వర్తక సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు..

ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం...!

- ప్రైవేట్ వాహనాలను ఢీకొట్టిన ఇసుక లారీ..
- సిఆర్పిఎఫ్ జవాన్ ఒకరు దుర్మరణం.. పలువురు పరిస్థితి విషమం..
- మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను ములుగు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..







తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 08 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా గోవిందరావుపేట తాడ్వాయి మండలాల మధ్య అటవీ ప్రాంతంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఇసుక లారీ పోలీస్ వాహనాన్ని ప్రైవేట్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ సిఆర్పిఎఫ్ జవాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. పలువురికి తీవ్రంగా గాయాలయ్యాయి. తెలిసిన వివరాల ప్రకారం.. ఏటూరునాగారం మండల కేంద్రం నుంచి ఐదుగురు సిఆర్పిఎఫ్ జవాన్లు పోలీస్ వాహనంలో ములుగు వైపు వస్తున్నారు. అదే సమయంలో ములుగు నుంచి ఏటూరు నాగారం వైపు వేగంగా వెళ్తున్న ఇసుక లారీ గోవిందరావుపేట తాడ్వాయి మండలాల మధ్య అటవీ ప్రాంతంలో ఎదురుగా వస్తున్న పోలీస్ వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న మరో ప్రైవేట్ కారు ను కూడా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రైవేట్ కారు ఇసుక లారీ కిందకు దూసుకుపోగా పోలీసు వాహనం అదుపుతప్పి అటవీ ప్రాంతంలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో కరీంనగర్ జిల్లాకు చెందిన సిఆర్పిఎఫ్ జవాన్ మొగుసూరి రమాకాంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో జవాన్లు గిరీష్ కుమార్. ప్రేమ్ ప్రకాష్. రంజాన్ ప్రసాద్. తీవ్రంగా గాయపడ్డారు. ప్రైవేట్ కారులో ప్రయాణిస్తున్న ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన సయ్యద్ సఫియా కు కూరగాయలయ్యాయి కూడా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రాహుల్ గాంధీ అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన ధర్నా..

- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం.
- ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత
- మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు..





మంగపేట. ములుగు జిల్లా అక్టోబర్ 08(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని గురువారం అంబేద్కర్ సెంటర్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ నీ అక్రమ అరెస్టును ఖండిస్తూ,శాంతియుత ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు గారితో పాటు జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు గార్లు మాట్లాడుతూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలందరూ కేంద్ర ఎన్నికల సంఘాన్ని సందర్శించి ఎలక్షన్ కమిషన్ ఆఫీసర్ జ్ఞానేశ్ కుమార్ కు సర్ కార్యక్రమం పై నివేదిక ఇవ్వడానికి శాంతియుత నిరసనగా బయలుదేరినటువంటి సందర్భంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం పోలీసులను ఉసుగొలిపి లాఠీచార్జి చేయిస్తూ,రాహుల్ గాంధీ నీ మరియు ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని శ్రీ,అదే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రచించినటువంటి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడికి ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండాలని దృఢ సంకల్పంతో ఓటు హక్కును కల్పించిన పిదప ప్రస్తుతం భారతదేశంలో దానికి భిన్నంగా ఓట్ల తొలగింపు అనేది పెద్ద కుంభకోణంగా అభివర్ణించడం జరిగింది.ఓట్ల తొలగింపు అనేది ప్రజాస్వామ్యకం,ఫాసిస్ట్ వ్యవస్థలో మగ్గుతున్నటువంటి వ్యవస్థలోకి నెట్టి వేయడం అని అన్నారు.రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం.దేశం కోసం దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసినటువంటి చరిత్ర గలిగిన కుటుంబం.మీ బీజేపీ ప్రభుత్వం,మీ మతతత్వ సిద్ధాంతాలతో ప్రజలను రెచ్చగొట్టుతూ,ఎలక్షన్ కమిషన్ను అడ్డం పెట్టుకొని మీరు అధికారం లోకి రావడం జరిగింది అని అన్నారు.ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.ఓట్ల తొలగింపు ప్రక్రియ అనేది వెనువెంటనే ఆపకపోతే సర్ కార్యక్రమాన్ని నిలిపి వేయకపోతే గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమం చేయక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో ఒక వజ్రాయుధం లాంటిది.దీనిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.బిజెపి ప్రభుత్వానికి నూకలు దగ్గర పడుతున్నాయని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ సభ్యులు కొమరం బాలన్న,జిల్లా ఆత్మ కమిటీ సభ్యులు గాదె శ్రవణ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యురాలు పాయం అనిత,జిల్లా యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ,మహిళా మండల అధ్యక్షురాలు శానం నిర్మల,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మూగల చంటి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బసారీకారి హరికృష్ణ,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య,జిల్లా సీనియర్ నాయకులు మానిరెడ్డి వెంకటరెడ్డి,కారుపోతుల నరసయ్య,మండల నాయకులు కాటబోయిన నరసింహారావు చిన్నపెల్లి రాంబాబు,తాతినేని హరికృష్ణగూడూరు రంజిత్,చింత చంద్రావతి,శానం సత్యనారాయణ,జంగం భానుచందర్ దుర్గం శివప్రసాద్,బిల్వాటి నరేష్,అన్నాల నరసింహారావు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

మంగపేట మండల అభివృద్ధికి మరో ముందడుగు..!

- రూ.6.80 కోట్ల ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం
- మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు..
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య..



మంగపేట. ములుగు జిల్లా అక్టోబర్ 08(సూర్యోదయ వార్త)

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ముందుచూపుతో మన ములుగు జిల్లాని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ,మంగపేట మండల కేంద్రానికి 6 కోట్ల 80 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి ఎస్.టి. సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయడం జరిగింది.సీతక్క కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, గురువారం బాలన్నగూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది..ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ,మంగపేట మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ,గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా అంతర్గత సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు..గ్రామాల్లో ఏ ఒక్క అంతర్గత సీసీ రోడ్డు గానీ,డ్రైనేజీ గానీ లేకుండా చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని,గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం బాగు పడుతుందని అన్నారు.మన మండల కేంద్రానికి అన్ని శాఖల ద్వారా అత్యధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో శ్రీ భద్రాచల సీతరామ చంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,మండల పార్టీ మాజీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి,ఏటూరు నాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బసారీకారి హరికృష్ణ,నాయకులు చిన్నపెల్లి రాంబాబు,గంగినేనీ శేషగిరి,మోడెం సత్యం, తొలేం సురేందర్,చీమల శ్రీను,లొంకరాజు ,యాలం నగేశ్ ,ధర్మయ్య,వబులోజు ప్రవీణ్,గోమాసు లక్ష్మినారాయణ, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు...

గిరిజన ప్రాంతంలో పెసా నిబంధనలను తుంగలో తొక్కి

- వివిధ రకాల పనులు చేసిన వివరాలు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఆర్టిఐ ద్వారా ఇవ్వాలి..
- మంగపేట ఎంపీడీవో కి వినతి పత్రం.
- మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు..



మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 08(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతం మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతీలలో పెసా గ్రామసభ తీర్మానం లేకుండా చేసిన పనులకు ఇచ్చిన వీడీసీలు సమాచారం హక్కు చట్టం 2005 ద్వారా వివరాలు ఇవ్వాలని మంగపేట ఎంపీడీవో బద్రు నాయక్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల కమిటీ చేయు ప్రాతినిధ్యం ఏమనగా మంగపేట మండలం షెడ్యూల్ ఏరియా/ఏజెన్సీ ప్రాంతంలోని 25 గ్రామపంచాయతీలలో పెసా గ్రామసభ తీర్మానం లేకుండా వీడిసిలు ఏర్పాటు చేసి ఉంటే, వాటికి సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.ప్రతి గ్రామపంచాయతీకి సంబంధించి క్రింది వివరాలను అందించగలరు:వీడిసి ఎవరి పేరుతో/ఎవరికి మంజూరు చేశారు?వీడిసి ఏర్పాటు చేసిన తేదీ ఏమిటి?సంబంధిత పెసా గ్రామసభ ఎప్పుడు నిర్వహించారు?గ్రామసభ తీర్మానం నంబర్, తేదీ వివరాలు ఏమిటి?వీడిసికి ఎంత నిధులు మంజూరు చేశారు?ఏ జీవో /ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నిధులు మంజూరు చేశారు?నిధులు ఎవరి ఖాతాకు/ఏ సంస్థకు విడుదల చేశారు?ఇప్పటివరకు చేపట్టిన పనులు ఏమిటి? వాటి ఖర్చు ఎంత?సంబంధిత తీర్మానాలు, మంజూరు ఉత్తర్వులు, బిల్లులు, వౌచర్లు మరియు ఖర్చుల వివరాల ప్రతులను ఇవ్వగలరు.పెసా షెడ్యూల్ ఏరియా గ్రామసభ అధికారాలను పరిగణనలోకి తీసుకుని, గ్రామసభ తీర్మానం లేకుండా విడిసిలు ఏర్పాటు చేసి లేదా నిధులు వినియోగించి ఉంటే, వాటిపై విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.కావున మంగపేట మండలంలోని మొత్తం 25 గ్రామపంచాయతీలకు సంబంధించిన పై వివరాలను గ్రామపంచాయతీ వారీగా సమాచారం హక్కు చట్టం 2005 ప్రకారం వివరాలు ఇవ్వాలని కోరుతూ ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్యసీమ మండల ప్రధాన కార్యదర్శి కొమరం రవికుమార్, మన్యసీమ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి తో లేం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు..

గోదావరిలో గల్లంతై బాలుడు మృతి...

- స్నేహితుడితో కలిసి నది వైపు వెళ్లి ప్రమాదం.
- ఒక్కగానొక్క కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు..





వాజేడు. ములుగు జిల్లా. అక్టోబర్ 08(సూర్యోదయ వార్త .)

– గోదావరిలో గల్లంతై ఆరేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన ములుగు జిల్లా వాజేడు మండలం పూసురు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్ రజిత దంపతుల కుమారుడు హేమంత్ (6) తోటి స్నేహితుడి తో కలిసి ఉదయం 8 గంటల సమయంలో గోదావరి వైపు వెళ్ళాడు. ఈ క్రమంలో కాలుజారి నదిలో పడిపోయి గల్లంతయ్యాడు. మూడు గంటలైనా తిరిగి ఇంటికి రాకపోవడంతో అతడితో వెళ్లిన మరో బాలుడునీ కుటుంబ సభ్యులు అడగగా గోదావరిలో గల్లంతైన విషయం తెలిపాడు. దీంతో గ్రామస్తులు నదిలో గాలింపు చేపట్టగా హేమంత్ మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న రెవిన్యూ పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రుల బంధువులు. కన్నీరు మున్నీరు గా విలపించారు.

దసరా నవరాత్రుల సందర్భంగా ఇసుక లారీల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలి..

మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 08(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



ములుగు జిల్లా మంగపేట మండల ప్రజలకు మరియు ప్రజా ప్రతినిధులకు తెలియపరుస్తున్న విషయం , తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగలలో ఒకటైన దసరా నవరాత్రులు ఈ నెల అక్టోబర్ 10వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఉండటంతో పాటు ప్రజలు కుటుంబాలతో కలిసి స్వగ్రామాలకు, వివిధ ప్రాంతాలకు దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది.ఈ సమయంలో రహదారులపై రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 10వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఇసుక లారీల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని మండల ప్రజల నుంచి అనేక విన్నపాలు మా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కు అందుతున్నాయి.ప్రజల ఇబ్బందులు, ప్రయాణికుల భద్రత మరియు విలువైన ప్రాణాలను పరిగణనలోకి తీసుకొని, సంబంధిత జిల్లా మరియు మండల అధికారులు తక్షణమే స్పందించి 21వ తేదీ వరకు ఇసుక లారీల రాకపోకలను నిలిపివేయాలని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ తరపున మనవి చేస్తున్నాము.

- కోడెల నరేష్ చైర్మన్

జ్వాలా చారిటబుల్ ట్రస్ట్

మంగపేట మండలం

పేరూరు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అశోక్...

వాజేడు. ములుగు జిల్లా అక్టోబర్ 08(సూర్యోదయ వార్త)



– ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సైగా అశోక్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆసిఫాబాద్ లో విధులు నిర్వహించిన ఆయన ఇటీవల బదిలీల్లో భాగంగా పేరూరు పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన గుర్రం కృష్ణ ప్రసాద్ ను ములుగు వి ఆర్ కు అటాచ్ చేశారు. కాగా మండలంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. బాధ్యతల అనంతరం సిబ్బంది ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు...

భూటారం.. మామిడిగూడెం రోడ్డు ప్రమాదకరం...!



ఏటూరు నాగారం. అక్టోబర్ 08(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని భూటారం – మామిడిగూడెం రోడ్డు ప్రమాదకరంగా మారింది. గతంలో వచ్చిన వరదల దాటికి జంపన్న వాగు భారీగా కోతకు గురై . రోడ్డు ఒడ్డు వాగులో కలిసిపోయింది. ఈ మార్గం ద్వారా సుమారు నాలుగు గ్రామాలు రాకపోకలు సాగిస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదం పొంచి ఉందని చేస్తున్నారు. కోతకు గురైన ఒడ్డు కు మరమ్మతులు చేపట్టి రహదారికి రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అంగన్వాడీ నుంచి పల్లె దవాఖాన వరకు పీఓ ఆకస్మిక తనిఖీలు..!

- విద్య, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి
-- లెనిన్ వత్సల్ టోప్పో,
- విద్యార్థులు, చిన్నారులు, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలిలి.

ఏటూరునాగారం, ములుగు జిల్లా అక్టోబర్ 08: (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఏటూరునాగారం మండలంలో విద్య, ఆరోగ్య సేవల పరిస్థితులను మెరుగుపరచే లక్ష్యంతో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆకులవారి ఘనపూర్ అంగన్వాడీ కేంద్రం, జీపీ పాఠశాలతో పాటు ఏటూరునాగారం సబ్ సెంటర్--1 (పల్లె దవాఖాన), సబ్ సెంటర్--2లను సందర్శించారు. అంగన్వాడీలో చిన్నారుల హాజరు, పోషకాహారం, రికార్డులు, అభ్యసన సామగ్రిని పరిశీలించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి



అభ్యసన స్థాయిని తెలుసుకుని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. పల్లె దవాఖానలు, సబ్ సెంటర్లలో వైద్య సేవలు, మందుల లభ్యత, నిల్వలు, రికార్డులు, రోగుల వివరాల నమోదును



పరిశీలించారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ విద్య, ఆరోగ్య సంస్థల్లో మెరుగైన సేవల కోసం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు...

గ్రామాల విద్యుత్ సమస్యల పరిష్కారానికి సర్పంచుల వినతి..

- విద్యుత్ శాఖ డీఈని కలిసిన ముళ్లకట్ట, చల్వాక సర్పంచులు..
- గ్రామాల్లో కరెంటు సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని డీఈ హామీ..

ఏటూరునాగారం, అక్టోబర్ 8:(సూర్యోదయ వార్త . ములుగు ప్రతినిధి)

ఏటూరునాగారం మండలంలోని ముళ్లకట్ట, చల్వాక గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఆయా గ్రామాల సర్పంచులు విద్యుత్ శాఖ అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. ముళ్లకట్ట సర్పంచ్ ఈసం జనార్దన్, చల్వాక సర్పంచ్ అట్టం రాంబాబు గురువారం ఏటూరునాగారం మండల విద్యుత్ శాఖ డీఈని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను డీఈ దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ సమస్యల కారణంగా గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నందున సంబంధిత సమస్యలను త్వరితగతిన



పరిష్కరించాలని కోరారు. దీనిపై విద్యుత్ శాఖ డీఈ సానుకూలంగా స్పందిస్తూ, గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామాల విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సర్పంచులు ఆశాభావం వ్యక్తం చేశారు..

బూడిదగడ్డ హాల్.. రికార్డులతోనే తేల్చాలి

రూ.70 లక్షల నిర్మాణంపై అపోహలు వద్దు

ప్రభుత్వ అనుమతులతోనే శంకుస్థాపన:

పరిరక్షణ కమిటీ

కొత్తగూడెం, అక్టోబర్ 8 (సూర్యోదయ వార్త) :

బూడిదగడ్డలో ప్రతిపాదిత కమ్యూనిటీ హాల్ స్థలంపై నెలకొన్న వివాదానికి అధికారిక రికార్డుల ఆధారంగానే పరిష్కారం చూపాలని బూడిదగడ్డ పరిరక్షణ కమిటీ కోరింది. ప్రజా అవసరాల కోసం ప్రతిపాదించిన కమ్యూనిటీ హాల్‌పై వాస్తవాలను పూర్తిగా పరిశీలించకుండా వార్తలు ప్రచురించడం వల్ల ప్రజల్లో అపోహలు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. స్థలానికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, ప్రభుత్వ ఉత్తర్వులు, మున్సిపల్ తీర్మానాలను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని కోరింది.

70 లక్షలతో నిర్మాణం

బూడిదగడ్డ ప్రాంత ప్రజల అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సుమారు రూ.70 లక్షలు



కేటాయించినట్లు కమిటీ తెలిపింది. అప్పటి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం మేరకు 2024లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో, అప్పటి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వేల్పుల దామోదర్ సమన్వయంతో శంకుస్థాపన జరిగినట్లు వెల్లడించింది. ప్రభుత్వ అనుమతులతో చేపట్టిన నిర్మాణంపై అనవసర వివాదాలు సృష్టించవద్దని కోరింది.

పక్క స్థలానికి జీఓ...

కమ్యూనిటీ హాల్ స్థలానికి సమీపంలోని మరో స్థలాన్ని 2017లో జీఓఎంఎస్ నంబర్ 571 ద్వారా డీసీసీబీ బ్యాంకుకు కేటాయించినట్లు కమిటీ పేర్కొంది. సర్వే వివరాలు, రెవెన్యూ రికార్డులు, ప్రభుత్వ ఉత్తర్వులను పరిశీలిస్తే స్థలాలపై స్పష్టత వస్తుందని తెలిపింది. సర్వే నంబర్ 143లో తమకూ హక్కులు ఉన్నాయంటూ కొందరు వ్యక్తులు హాల్ స్థలంలోకి రావడంతో అప్పట్లో ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే 10, 11, 49 డివిజన్ల ప్రజలకు వివాహాలు, సమావేశాలు, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని కమిటీ తెలిపింది. ప్రజా ప్రయోజనంతో చేపట్టిన నిర్మాణంపై వివాదాలకు తావులేకుండా అధికారులు వెంటనే రికార్డులను పరిశీలించి స్పష్టత ఇవ్వాలని కోరింది. మీడియా కూడా వార్తలు ప్రచురించే ముందు సంబంధిత అధికారుల వివరణ, ప్రభుత్వ ఉత్తర్వులు, మున్సిపల్ తీర్మానాలు, రెవెన్యూ రికార్డులను పరిశీలించాలని విజ్ఞప్తి చేసింది.

కొత్తగూడెంలో తొమ్మిది రోజుల పాటు ఘనంగా బతుకమ్మ సంబరాలు

రేపటి నుంచి 18 వరకు డా. జీఎస్ఆర్

చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు

కొత్తగూడెం, అక్టోబర్ 8 (సూర్యోదయ వార్త)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కొత్తగూడెంలో తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రేపటి నుంచి 18వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ లైన్ విద్యానగర్ కాలనీలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత ఐదేళ్లుగా కొత్తగూడెం నియోజకవర్గంలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది మరింత విస్తృతంగా కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. గడల శ్రీనివాసరావు వేడుకల్లో పాల్గొననున్నారు. వేడుకల్లో భాగంగా ప్రతిరోజూ అత్యుత్తమంగా అలంకరించిన బతుకమ్మకు పట్టుచీరను ప్రథమ బహుమతిగా అందించనున్నారు. మరో నలుగురు మహిళలకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నారు. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.